మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

14.03.2025 శుక్రవారం Friday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 330 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar


## కెప్టెన్ వేటలో ఢిల్లీ

ముందు వరుసలో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్




సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



## 22న జేఏసీ సమావేశానికి రేవంత్‌కు డీఎంకె ఆహ్వానం

- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డీఎంకే నిర్వహించే జేఏసీ సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉ ఒందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు.

మిగతా 2 లో



# జగదీష్‌రెడ్డి వ్యాఖ్యల దుమారం

## కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం

**ఈ సభ మీ సొంతం కాదు.. అనే పదంపై అసెంబ్లీలో గందరగోళం**

బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్

గందరగోళం మధ్య సభ 15 నిముషాలు వాయిదా

దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క

ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

సమావేశాలు ముగిసే వరకు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్



తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య లకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయటాన్ని ఖండిస్తూ.. బీఆర్ఎస్ సభ్యులు నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్ కేటీఆర్.. కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 14న తెలంగాణ వ్యాప్తంగా నిరసనలనలకు పిలుపునిచ్చారు.

03

**మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం**

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

ఓబామా లాంటి ప్రముఖుల హాజరు

60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం

కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి



02

**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం



## ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, దాసోజు శ్రవణ్, నెల్లికంటి సత్యం ఎన్నిక

ఎమ్మెల్సీ ధ్రువీకరణ పత్రాల అందజేత

02

# ప్రభుత్వ పెద్దలతో రహస్య భేటీలేంటి?

ఇలా అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తదా?

- పార్టీలోని పాత స్లాప్‌ను బహిష్కరించాలి
- రెడ్డి సామాజిక వర్గంలో చేతిలో బీజేపీ
- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు




03

## 17 మంది మావోల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

02



# అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

- సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



02



04

## రేపటి నుంచి ఒంటిపూట బడి

ఏప్రిల్ 23 వరకు నిర్వహించాలని నిర్ణయం

## ఎస్ఎల్‌బీసీ వద్ద సహాయక చర్యలు



# ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం



**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణలో ఎమ్మెల్యే కో టాలో ఐదు ఎమ్మెల్సీ స్థా నాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థా నాలకు 5 నామినేషన్లు దా ఖలు కావడంతో ఏకగ్రీవ మైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాటజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

## ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీలు ఏకగ్రీవ ఎన్నిక

**అమరావతి, మార్చి 13 :** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార పార్టీలో ఉన్న కూటమి పార్టీలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున కావలి గ్రీష్మ, తిరుమల నాయుడు, బీద రవిచంద్ర, బీజేపీ నుంచి సోము వీర్రాజు , జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబు ఎన్నికయ్యారు. వైసిపికి 11 మంది మాత్రమే సభ్యులు ఉండడంతో పోటీ చేసినా గెలుపొందే అవకాశాలు లేకపోవడంతో రంగంలోకి దిగలేదు. దీంతో 5 పోస్టులకు ఐదుగురు మాత్రమే కూటమి సభ్యులు నామినేషన్ వేయడంతో వారంతా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా.. మార్చి 10న నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. అంతకు ముందే జనసేన పార్టీ అభ్యర్థి నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

### పోలీసులకు లొంగిపోయిన 17మంది మావోలు

**బీజాపూర్, మార్చి 13:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 17మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 9మందిపై రూ.24లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్లు తెలిపారు. దినేష్ తలపై రూ.8లక్షలు, జ్యోతిపై రూ.5లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే, ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ.5లక్షలు, మరో ఆరుగురి తలలపై రూ.లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హోదాల్లో చురుగ్గా ఉన్నవారేనన్నారు. వీరి లొంగుబాటు వెనుక డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు, బస్తర్ టైగర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే, గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు. లొంగిపోయిన వారికి రూ. 25వేలు చొప్పున సహాయం అందించామని.. ప్రధాన స్రవంతిలోకి చేర్చేందుకు ప్రభుత్వ విధానం ప్రకారం వారికి పునరావాసం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది బస్తర్‌లో 792మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో 65మంది లొంగిపోయారు.

## సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి 13 :** సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్: కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 13:** జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు



కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో భారత్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**ఖమ్మం,మార్చి13:** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. 'నా మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గవర్నర్ ప్రసంగానికి కాదు.. కేసీఆర్ చర్చకు రావాలి

### కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

**కాంగ్రెస్ పాలనలో చేసినన్ని పాలసీలు ఎవరూ చేయలే : సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 13:** మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

## మరోమారు భగ్గుమన్న పసిడి

**న్యూఢిల్లీ,మార్చి13 :** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.600 పెరిగి రూ.89,450కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది. మళ్లీ దాదాపు 20 రోజుల తర్వాత బంగారం ధర మళ్లీ అదే స్థాయికి చేరిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు వెండి సైతం ఒక్క రోజులో కిలోకు వెయ్యి రూపాయలు మేర పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,00,200గా ఉన్న వెండి ధర రూ.1,01,200కు చేరింది. ఇది ఐదు నెలల గరిష్ఠానికి సమానం. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ఔన్సు ధర 2946 డాలర్లకు చేరింది. అమెరికాలో తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు పసిడి ధర పెరగడానికి కారణమయ్యాయి. అంచనాల కంటే తక్కువగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ కారణంతోనే బంగారం వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

## అప్పలున్నా అభివృద్ధి ఆగడం లేదు

- సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, 'కేంద్రం పెద్దన్న లాగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. బీజేపీ నేతలు తులం బంగారం గురించి మాట్లాడుతున్నారు. 15 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పారు, ఏమైపోయాయి? రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ వారి కోసం ఉరి చట్టాలు తీసుకొచ్చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు' అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే నిధులను కేంద్రం తిరిగి ఇవ్వడం లేదు. పైగా, బాత్రూంలపై, రేషన్ షాపులపై బీజేపీ నేతల ఫోటోలు పెట్టాలని చెబుతున్నారు' అని మంత్రి మండిపడ్డారు. 'రైతు రుణమాఫీపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం నిర్మల్ నియోజకవర్గంలో 23,906 మంది రైతులకు రూ.202.55 కోట్ల రుణ మాఫీ చేసింది. రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయడం ద్వారా రైతులకు



మద్దతుగా నిలుస్తున్నాం. నిర్మల్‌కు వచ్చి దీనిపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక్క అడుగు కూడా తగ్గించదని, అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీజేపీ అనవసర విమర్శలు చేయడం మానేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# సభ అందరిదీ.. మీ సొంతం కాదు



- స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు
- అసెంబ్లీలో దుమారం
- బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్
- గందరగోళం మధ్య సభ 15 నిముషాలు వాయిదా

**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బీఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రే పాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య లకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. స భ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ స భ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీ శ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డి మాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో త ప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని అధికార పార్టీ సభ్యులు డిమాండ్ చేసారు. సభలో గందరగోళం నెలకొన డంతో స్పీకర్ సభ 15నిముషాలు వాయిదా వేశారు. అంతకు ముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగ దీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదే ళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పు పడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్‌కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రైతు భరోసా ఎప్పుడిచ్చారు? రుణమాఫీ ఎక్కడ చేశారు? ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు? గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్ధాలు చె ప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్‌రెడ్డి సూచించారు. జగదీష్‌రెడ్డి కామెంట్స్‌కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దళితుడిని సీఎం చేస్తామని బీఆర్ఎస్ చేసిందా? మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిందా? ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ కాం గ్రెస్ పూర్తి చేసినవేనన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. మీరు పదేళ్లలో చేయలేనిది.. తాము 14 నెలల్లో చేశామని కోమటిరెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్



**హైదరాబాద్, మార్చి 13:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. సస్పెం డ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమా ర్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనం తో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించా లని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపో తున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానా లను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చార న్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడా రని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించార న్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌ను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్‌రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకో వాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటి రెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# జగదీష్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- స్పీకర్‌ను అవమాననించారంటూ కాంగ్రెస్ తీవ్ర అభ్యంతకరం

**హైదరాబాద్, మార్చి 13:** సభ మీ సొంతం కాదంటూ స్పీ కర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటీ అయ్యారు. జగదీష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు. నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీయదని.. సభను ఎందుకు వాయిదా వేశారో తెలీదని అన్నారు. కాంగ్రెస్ డిపెన్స్‌లో పడిందని, స్పీకర్‌ను కలిశామని, రికార్డు తీయాలని అడిగామన్నారు. దళితుడుని అగౌవరం పరిచే విధంగా జగదీష్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 15 నిమిషాల అయినా వీడియో రికార్డు స్పీకర్ తెప్పించలేదని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని హరీష్ రావు అన్నారు.

# ప్రభుత్వ పెద్దలతో రహస్య భేటీలేంటి?



**హైదరాబాద్, మార్చి 13:** పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉ ండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్‌రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## మీడియా పాయింట్ వద్ద
# మాటల యుద్ధం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు
- సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, మార్చి 13:** అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

### కేటీఆర్ హుందాగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్



కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందాగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు.. కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

### సీఎంను అగౌరవపర్చేలా హరీష్ మాటలు : బీర్ల ఐలయ్య



హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారం టూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

### సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి



ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి పరువును రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. 'నువ్వు సక్కగా పాలన చేస్తే జర్నలిస్టులు రైతులు నిన్ను తిట్టేవారు కాదు కదా. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి' అంటూ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### రేవంత్ అలా మాట్లాడటం సబబు కాదు : గంగుల



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పట్ల సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు కరెక్టు అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. '2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి' అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శుక్రవారం 14 మార్చి 2025




# జనాభా పెరుగుదల.. దుర్మార్గపు ఆలోచన!

రాజకీయ నాయకుల ఆలోచనలు.. వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి. హోలీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన.. మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యాలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉ ండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది. పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు. ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభివృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకేతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ధి చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

# సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష

### మరోమారు ప్రయోగం విఫలం

**వాషింగ్టన్, మార్చి 13 :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఫ్లోరిడాజి నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్ భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయి-ంపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.



# రేపటి నుంచి ఒంటిపూట బడి

### ఏప్రిల్ 23 వరకు నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 13:** వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23వరకు ఒంటి పూట బడుల నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు కొనసాగనున్నాయని విద్యాశాఖ వెల్లడించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. పదవ తరగతి పరీక్షలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. 12:30నుండి మధ్యాహ్నం భోజనం వడ్డిస్తారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం ఒంటి పూట బడుల నిర్వహణను ముందుకు తెచ్చింది. గతంలో ఏప్రిల్ నెలలోనే ఒంటిపూట బడుల అమలు నిర్ణయించేవారు. కానీ, ఈసారి మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందుగానే అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా వేసవి కాలంలో మధ్యాహ్న వేళల్లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయి. దీని ప్రభావం ఎక్కువగా పిల్లలపై పడే అవకాశం ఉంది. విద్యార్థుల దైనందిన ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ఒంటి పూట బడులను నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువ. అధిక ఉష్ణోగ్రతల వల్ల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఎండదెబ్బ, డీహైడ్రేషన్, తలనొప్పి, నీరసం వంటి



# హోలీతో పాటు రంజాన్ శుక్రవారం

### ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి 13:** 35 ఏళ్ల తర్వాత హోలీ పండుగ, రంజాన్ మాసమ-ంలోని రెండవ శుక్రవారం ఒకే రోజు వచ్చాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రెండు పండుగలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ సిటీ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జోన్ లోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాలలో పికెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులకు కోరారు. అసాంఘిక శక్తులపై, వెగాబాండ్ లపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. రంగుల హోలీ తమ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని సీవీ ఆనంద్, డీజీ కమిషనర్ ఆఫ్ పోలీసు తెలిపారు. భాగ్యనగర వాసులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్ (అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్), చైతన్య కుమార్ , జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# చదువుకోమని మిమ్ములను కొట్టలేం.. తిట్టలేం

**విజయనగరం, మార్చి 13:** ఈ రోజుల్లో పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా.. స్మార్ట్‌ఫోన్లతో గడిపేస్తున్నారు.. టీవీలకు ఎగబడుతున్నారు.. అందేకాదు.. ఉపాధ్యాయుడు మంచి మాటలు చెబితే.. పట్టించుకోవడం తర్వాత సంగ తి.. ఎదురు తిరగడం.. మరోవైపు.. మా పిల్లలపై మీరు వ్యవహరించిన తీరు సరిగా లేదంటూ.. పిల్లల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులను తప్పుబడుతోన్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.. ఈ నేపథ్యంలోనే.. మీకు మేం ఏమీ చేయలేక పోతున్నాం.. అందుకే నన్ను నేనే శిక్షంచుకుంటున్నాను అంటూ.. ఉపాధ్యాయుడుచేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..ఓ ఉపాధ్యాయుడు గుంజీలు తీయడం, పొర్లు దండాలు పెట్టడం వైరల్‌గా మారిపోయింది.. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొబ్బిలి మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించుకుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ మేం ఏమి చేయలేం నిస్సహాయ స్థితిలో ఉ న్నామని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రస్తుత రోజుల్లో పిల్లలకు చదువు రాకపోతే వాళ్లకి బుద్ధి నేర్పే పద్ధతిలో మేం చెప్తే మా పైన అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు.. మేం ఏమి చేయాలో తోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. మమ్మల్ని క్షమించండి అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండం పెట్టారు.. స్టేజ్‌పై గుంజీలు తీశారు.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నందుకే ఈ విధంగా గుంజీలు తీసున్నానని పేర్కొన్నారు.. మేం కొట్టలేం.. తిట్టలేం.. ఏమీ చేయలేం.. మీ దగ్గర చేతకాని వారిలాగా చేతులు కట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.. అంటూ ఆ హెచ్‌ఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్నాయి.. దీంతో.. ఆ వీడియో కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది.



# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**మహబూబ్‌నగర్, మార్చి 13 :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.



# ట్రాఫిక్ అవగాహన పార్కుతో ప్రమాదాల నివారణ : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జనతా న్యూస్: ట్రాఫిక్ పార్కు సందర్శించడం ద్వారా పిల్లలకు అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గల పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పట్ల పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు, గుర్తులు, సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. నమూనా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి అక్కడ అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించే బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ ట్రాఫిక్ పార్కు సందర్శించేలా చూడాలని తెలిపారు. చిన్నప్పటి నుండే ట్రాఫిక్ అవగాహన వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ట్రాఫిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రతి గుర్తు గురించి పిల్లలకు వివరించాలని అన్నారు. పార్కు డివైడర్లలో పూల మొక్కలు నాటించాలని సూచించారు. పార్కు సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను పలకరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఉన్న క్యాంటీన్ ని పరిశీలించారు. స్వశక్తి కేంద్రాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్, తహసిల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడే ఆనందయ్య మఠం జాతర



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం బేగంపేట గ్రామంలో శుక్రవారం ప్రముఖ శైవ క్షేత్రం ఆనందయ్య మఠంలో జాతర మహోత్సవం అంగ -రంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాముని పౌర్ణమికి హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని , ప్రతి ఏటా ఈ జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పూజారి నందయ్య మాట్లాడుతూ దైవాంశ సంభూతులైన శ్రీ సద్గురు ఆనందయ్య గ్రామ నడి ఒడ్డున మఠం నిర్మించుకుని, స్వయంగా శివ భక్తుడైన ఆయన మఠం ప్రక్కనే సంగమేశ్వర ఆలయాన్ని నిర్మించి శివలింగాన్ని ప్రతిష్టించి ఆయన శిష్యులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధిస్తూ, ఆ కాలంలో ప్రజలను పట్టిపీడిస్తున్న మొండి వ్యాధులను నయం చేస్తూ, వారి కష్టసుఖాలలో తోడుగా నిలిచారని, అదే మఠంలో లోకకళ్యాణార్థం సజీవ సమాధి అయినట్లు పూర్వికులు చెబుతారు. ఆయన సేవలకు గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ ప్రతి ఏటా హోలీ పండుగకు మఠంలో జాతర కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరలో భాగంగా శివలింగానికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తూ, అన్న ప్రసాదాల వితరణ ఉంటుందని, సాయంత్రం ఆలయం చుట్టూ, సద్గురు ఆనందయ్య , బసవేశ్వరుడి స్మరణతో అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఇట్టి జాతరకు మండల ప్రజలతోపాటు , సిద్దిపేట మరియు ఇతర జిల్లాల నుండి ప్రజలు హాజరై జాతర కార్యక్రమంలో పాలుపంచుకుంటారని పేర్కొన్నారు.

## కాన్షిరాం జయంతి సభను విజయవంతం చేయండి

**బీఎస్పీ పార్టీ బెజ్జంకి ప్రధాన కార్యదర్శి నిషాని సురేష్.**




జనత న్యూస్ బెజ్జంకి : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షి రాం 91వ జయంతి సభను విజయవంతం చేయాలని బీఎస్పీ పార్టీ శ్రేణులకు, ఆయన అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు బెజ్జంకి మండల బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి నిషాని సురేష్ గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్షిరాం అణగారిన బహుజన హక్కుల కోసం వారి హక్కుల పరిరక్షణకు పార్టీని స్థాపించి, వాటి సాధన కోసం నిరంతర పోరాటాలు చేసి, బహుజనులను ఐక్యం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన జయంతి మార్చి 15 శనివారం. ఇట్టి కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కు ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమానికి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీఎస్పీ పార్టీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, సెంట్రల్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డి నేటర్ డిజిపి పూర్ణచందర్ తదితర ప్రముఖులు హాజరైతున్నట్లు పేర్కొన్నారు.

## గ్రూప్ ఉద్యోగాలతో సత్తా చాటిన మండల ఆణిముత్యాలు



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన సీత కొమురయ్య -లక్ష్మీ దంపతులకు చెందిన ఇద్దరు కుమారులు సీత వెంకటేష్,సీత హరికృష్ణలు ఇటీవల జరిగిన గ్రూప్-1,గ్రూప్-2 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పెద్ద కుమారుడు వెంకటేష్ గ్రూప్ -1 లో 466 మార్కులు సాధించారు.ర్యాంకులు ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం వెంకటేష్ పాల్వంచ కేటీపీఎస్ (కొత్తగూడెం థర్మల్ పవర్ జెన్కో స్టేషన్ లో ఏఇ గా విధులు నిర్వహించడం జరుగుతుంది.రెండవ కుమారుడు హరికృష్ణ కు రాష్ట్ర స్థాయిలో 184 ర్యాంకు సాధించారు.

## విత్తన బంతులు మానవాళికి రక్షక బంతులు



కరీంనగర్, జనతా న్యూస్ : విత్తన బంతులు మానవాళి పాలిట రక్షక బంతులని, మొక్కలే మనుషుల్ని రక్షిస్తాయని రిసోర్స్ పర్సన్స్ మాడిశెట్టి గోపాల్, కె ఎస్ అనంతా చార్య అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా వారు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడికల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంట సందర్శించి పాఠశాల విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ వర్మి కంపోస్ట్ తయారీ గురించి తెల్పి తయారీ విధానాలు తెల్యజేయడం జరిగింది. రిసోర్స్ పర్సన్ గా మాడిశేట్టీ గోపాల్,కె ఎస్ అనంతాచార్య వ్యవహరించారు. కార్యక్రమం లో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శోభారాణి సైన్స్ ఉపాధ్యాయులు 8,9 తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు



కరీంనగర్, జనతా న్యూస్: హెూలీ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆయన పలు సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. ప్రార్ధన మందిరాలు, జంక్షన్ల వద్ద కేటాయించబడిన సిబ్బందిని మరియు బందోబస్తును స్వయంగా పరిశీలించారు. హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. హెూలీ పండుగ రోజున ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా, రోడ్లపై పండుగ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని వారు సూచించారు. కమిషనరేట్ ప్రజలందరికీ కరీంనగర్ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి 'భవిత' విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: భవిత కేంద్రాలలో ప్రత్యేక విద్య నేర్చుకుంటున్న ప్రతి దివ్యాంగ విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లతో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు మంజూరు చేసే యూ డి ఐ డి కార్డుల పట్ల భవిత విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేక విద్యను అభ్యసించే ఉపాధ్యాయులు అన్ని భవిత సెంటర్లను సందర్శించాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులు తమ పనులు తాము చేసుకునే విధంగా నేర్పించాలని సూచించారు. భవిత కేంద్రాలకు కావలసిన ప్రత్యేక వస్తువులు, ఆట పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అందుకు సంబంధించి కావాల్సిన అవసరాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. మేనరిక వివాహాల అనర్థాలు, గర్భిణిగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కోఆర్డినేటర్ ఆంజనేయులు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.ఈ.ఆర్.పిలు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ హెూళి కేళి



కరీంనగర్, జనతా న్యూస్ : హెూళి రంగుల పండుగా పిలువడం జరుగుతుందని మరియు జీవితాల్లో వెలుగులు నింపే పండగని తద్వారా సమాజంలో ఆనందం మరియు వాత్సల్యం వెల్లివిరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ హెూళి కేళీ కి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో వారి జీవనాన్ని కొనసాగించాలని మరియు ఆర్థికంగా సుభిక్షంగా ఉండాలని తెలుపుతూ ప్రతిఒక్కరు జీవితాన్ని ఇతరులకు ఆదర్శప్రాయంగా కొనసాగించాలని వారు కోరారు. నేడు చాలా మంది పలు కారణాల వలన మానవ బంధాలకు దూరమవుతున్నారని మరియు ప్రేమా వాత్సల్యం తరిగిపోతుందని విచారం వ్యక్తం చేస్తూ ప్రతిఒక్కరు సోదర భావంతో మెదిలి ఇతరులకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని వారు చెప్పారు. సమాజంలో వివిధ రకాల వ్యక్తులు వివిధ రకాల గుణాలతో ఉంటారని మరియు చెడు గుణాలను వదులుకునేటట్లుగా ప్రోత్సాహకాలను అందిచాలని చెప్పారు. ఈ పండుగను అత్యంత ఆనందోత్సవాల మధ్య ప్రపంచం వ్యాప్తంగా ఘనంగా విభిన్నంగా నిర్వహించుకుంటారని మరియు సహజసిద్ధమైన రంగులతో హెూళీని నిర్వహించుకోవాలని అభిప్రాయపడుతూ మత సామరస్యానికి విలువైన ప్రతీకగా ఉంటుందని చెపారు. హెూలీ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను అట్టహాసంగా ఆకాశమే హద్దుగా అన్నట్టు నిర్వహించడం జరిగినదని చెప్పారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలసిన టీ జాక్ ప్రతినిధులు



హుజురాబాద్ మార్చి 13 జనతా న్యూస్: హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్యను జేఏసీ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసిసారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సమస్యల గురించి చర్చించారు. ఇదే సమయంలో తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్ల తో టెలీ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమీషనర్లతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య పని విధానాన్ని డైరెక్టర్ ప్రశంసించడం విశేషం. ఆస్తిపన్ను వసూళ్ళలో హుజురాబాద్ మున్సిపాలిటీ తీసుకుంటున్న చర్యలపై ప్రశంసలు చేస్తూనే, భవిష్యత్ లో తీసుకోబోయే కార్యాచరణపై డైరెక్టర్ మార్గదర్శనం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను, సిబ్బందిని జేఏసీ ప్రతినిధులు కూడా అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ను కలుసుకున్న వారిలో హుజురాబాద్ జే.ఏ.సి. చైర్మన్ ఆవునూరి సమ్మయ్య, కన్వీనర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు పొడిశెట్టి వెంకట రాజం, పులి జగన్నాథం తదితరులు ఉన్నారు.

## ములకనూరు మోడల్ స్కూల్లో "ఉడాన్ విక్టరీ వైబ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహణ



జనత న్యూస్, చిగురుమామిడి: మండలంలోని ములకనూరు మోడల్ స్కూల్లో 'ఉడాన్ - విక్టరీ వైబ్స్' పేరుతో 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపే ప్రత్యేక కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకమైనదని, మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, పాఠశాలలో అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఒకేషనల్ కోర్సులను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉత్తమ భారత పౌరులుగా తయారవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే కఠిన చర్యలు

**ఎస్సై జె.కృష్ణారెడ్డి**




జనత న్యూస్ బెజ్జంకి : హెూలీ పండుగ నేపథ్యంలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు బెజ్జంకి ఎస్సై జె. కృష్ణారెడ్డి గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వెళ్తున్న తెలియని/ ఇష్టం లేని వ్యక్తులపై , వాహనాలపై రంగులు చల్లవద్దని, పబ్లిక్ రోడ్స్ స్థలాలలో రంగులు చల్లుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, బైక్స్, ఇతర వాహనాలపై గుంపులుగా తిరగడం నిషేధం అని తెలిపారు. నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండగ సాంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని, చెరువులు, ప్రాజెక్టులు, లోతట్టు జల ప్రదేశాల్లో స్నానాలు చేయడం ప్రమాదకరమని సూచించారు.

## తమిళనాడు బడ్జెట్ నుంచి
# రూపాయి సింబల్ మాయం



**చెన్నై :** జాతీయ విద్యావిధానంపై తమిళనాడు, కేంద్రం మధ్య జరుగు తున్న వివాదం మరో మలుపు తిరిగిం ది. తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూపాయి సింబల్‌ను తొలగించారు. ఆ స్థానంలో తమిళనాడులో రూ అనే అర్థం వచ్చే అక్షరాన్ని చేర్చారు. దీంతో భాషల వివాదం మ రింత ముదిరినట్లైంది. తమిళ సంఘా లు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. మాతృభాషను కాపాడుకొనేందుకు తీసుకొన్న చర్యగా అభివర్ణించాయి. కాగా మరికొందరు మాత్రం జాతీయ చిహ్నాన్ని తక్కువ చేసి చూపించారని మండిపడ్డారు. ముఖ్యంగా తమిళనాడులో హిందీ భాషను సబ్జెక్టుగా చేర్చడాన్ని డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే సీఎం స్టాలిన్ దీనిపై స్పందించారు. "తమిళనాడు విద్యార్థులు మూడో భాషను నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ కొందరు మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, ఉత్తరాదిలో మూడో భాష కింద ఏ భాషను నేర్పుతున్నారో చెప్పడం లేదు. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముంది?" అని ప్రశ్నించారు. విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలని ఎన్ఈపీ-2020 సిఫార్సు చేస్తోంది. ఇందులో కచ్చితంగా రెండు భారతీయ భాషలుండాలి. ఈ ఫార్ములా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలన్నింటికీ వర్తిస్తుంది. అయితే విద్యార్థులకు నేర్పాల్సిన భాషలేమిటన్నది నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలదే. జాతీయ విద్యావిధానంలోని కీలక అంశాలను, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరించిన కారణంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద అందించాల్సిన రూ.573 కోట్లను నిలిపేసింది. ఎన్ఈపీ మార్గదర్శకాలు అమలు పరిస్తేనే కేంద్రం తన వాటా నిధులు అందిస్తుందని విధాన నిబంధనలు చెబుతున్నాయి.

## స్పేడెక్స్ డీ డాకింగ్ ప్రక్రియ విజయవంతం



**న్యూఢిల్లీ :** అంతరిక్ష ప్రయోగాల్లో భాగంగా ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానం చేసే మిషన్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన విషయం తెలిసిందే. భవిష్యత్‌లో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు అవసరమైన ఈ కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టిన ఇస్రో ఆ దిశగా మరో అడుగు వేసింది. తాజాగా స్పేడెక్స్ డీ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించింది. దీనిపై అంతరిక్ష సంస్థకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ విజయం ప్రతి భారతీయుడిలో ఉత్సాహాన్ని నింపుతుంది. నమ్మశక్యం కాని డీ డాకింగ్ ప్రక్రియను స్పేడెక్స్ శాటిలైట్లు పూర్తి చేశాయి. భారతీయ అంతరిక్ష స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్ ప్రయోగాలకు మార్గాన్ని సుగమం చేసింది" అని మంత్రి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానించే మిషన్‌లో భాగంగా ఇస్రో.. గతేడాది డిసెంబర్ 30న ఛేజర్, టార్గెట్ జంట ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించింది. పలు ప్రయత్నాల అనంతరం చివరకు జనవరి 16న డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా చేపట్టింది. దీంతో ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. ఈ ప్రక్రియ విజయవంతం కావడంతో ఈ ప్రయోగాలను పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది. మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు.

## ఎక్స్ఛేంజీ పెట్టి రూ.8 లక్షల కోట్ల క్రిప్టో మోసం
### కేరళలో చిక్కిన నిందితుడు



**న్యూఢిల్లీ :** క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజీ పెట్టి రూ.లక్షల కోట్లు కొల్లగొట్టిన కేటుగాడు ఎట్టకేలకు చిక్కాడు. అమెరికాలో భారీ క్రిప్టో మోసానికి పాల్పడి పరారీలో ఉన్న లిథువేనియా దేశస్థుడిని కేరళ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. రూ.8 లక్షల కోట్ల క్రిప్టో మోసానికి సంబంధించి నిందితుడు అలెక్సెజ్ బెస్కియోకోవ్ అమెరికాలో వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. లిథువేనియాకు చెందిన అలెక్సెజ్ కొన్నేళ్ల కిందట 'గారంటెక్స్' పేరుతో క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజీని ఏర్పాటుచేసినట్లు యూఎస్ సీక్రెట్ సర్వీస్ డాక్యుమెంట్లు వెల్లడించాయి. దీనిద్వారా కంప్యూటర్ హ్యాకింగ్, నార్కోటిక్స్ లావాదేవీలు, రాన్సమ్‌వేర్ వంటి మోసాలకు పాల్పడేవాడు. "నిబంధనలను ఉల్లంఘించి ఈ ఎక్స్ఛేంజీలో అంతర్జాతీయ నేర సంస్థలు, ఉగ్ర ముఠాల క్రిప్టో లావాదేవీలను నిర్వహించేవాడు. ఇందుకుగానూ అతడు వందల మిలియన్ల డాలర్లను అందుకున్నాడు. అలా వచ్చిన డబ్బుతో డ్రగ్స్ అక్రమ రవాణా, హ్యాకింగ్, సైబర్ నేరాలకు పాల్పడ్డాడు" అని అమెరికా దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటివరకు అతడు 96 బిలియన్ డాలర్ల మేర (భారత కరెన్సీలో దాదాపు రూ.8.3 లక్షల కోట్లు) మోసానికి పాల్పడినట్లు తెలిపారు. దీంతో అగ్రరాజ్యంలో అలెక్సెజ్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్‌లో అమెరికా అతడిపై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి పరారీలో ఉన్నాడు. అతడు భారత్‌లో ఉన్నట్లు తెలుసుకున్న యూఎస్ అధికారులు.. కేంద్ర విదేశాంగశాఖను సంప్రదించారు. అనంతరం ప్రొవిజినల్ అరెస్టు వారెంట్ జారీచేయగా.. సీబీఐ, కేరళ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టి తిరువనంతపురంలో నిందితుడు అలెక్సెజ్‌ను అరెస్టు చేశారు. అతడు భారత్ వదిలి మరో దేశానికి పారిపోయేందుకు సిద్ధమవుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రమాదంలో 85లక్షల మంది విద్యార్థుల భవిత
### పేపర్ లీకేజీలపై రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ :** ప్రశ్నాపత్రాల లీక్‌లపై కాంగ్రెస్ అగ్రనా యకుడు, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మరోసారి స్పందిం చారు. ఈ లీక్‌ల కారణంగా కష్టపడి చదివే విద్యార్థులు ఆందోళనకు గురవు తున్నారన్నారు. దీనిపై పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ప్రశ్నాపత్రాల లీకులతో 6 రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. వీటి కారణంగా కష్టపడి చదివే పిల్లలతో పాటు వారి కుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నాయి. వారి కష్టానికి తగిన ఫలితం అందడం లేదు. దీని వల్ల కష్టపడి పనిచేయడం కంటే నిజాయితీగా లేకపోవడమే మంచిదనే తప్పుడు సందేశం భవిష్యత్తు తరాలకు వెళ్తుంది. అది ఆమోదయోగ్యం కాదు. నీట్ పేపర్ లీక్ దేశాన్ని కుదిపేసి ఏడాది కూడా కాలేదు. దీనిపై మేము పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తంచేశాం. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం లీకులను అడ్డుకోలేకపోయింది. ఇది వారి వైఫల్యానికి నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విభేదాలు పక్కనబెట్టి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వీటిని అరికట్టగలం. ఈ పరీక్షలు మన పిల్లల హక్కు. దాన్ని ఎలాగైనా రక్షించాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. పేపర్‌లీక్‌లపై ఓ వార్తా సంస్థ రాసిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ పోస్టు చేశారు.

# డిమాండ్లు పాతవే.. అయినా వెల్లడించని రష్యా



**వాషింగ్టన్ :** ఉక్రెయిన్ యుద్ధం ముగించాలన్నా.. అమెరికాతో సంబంధాలు పునరుద్ధరించాలన్నా తీర్చాల్సిన డిమాండ్ల లిస్టును రష్యా బయటపెట్టింది. నేడు వాటిని వాషింగ్టన్‌కు అందజేసింది. కాకపోతే ఆ డిమాండ్లు ఏమిటనేది మాత్రం బయటకు వెల్లడించలేదు. గత మూడు వారాల నుంచి అమెరికా-రష్యా అధికారులు వర్చువల్ విధానంలో చర్చలు జరుపుతున్నారు. కాకపోతే మాస్కో పంపిన డిమాండ్లలో చాలావరకు గతంలో ఉక్రెయిన్‌కు అందించినవే ఉన్నట్లు తెలుస్తోంది. వీటిల్లో కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, విదేశీ దళాలను ఉక్రెయిన్‌లోకి అనుమతించకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు రష్యాకు చెందుతాయని అంగీకరించడం వంటివి ఉండొచ్చని భావిస్తున్నారు. దీంతోపాటు అసలు యుద్ధానికి మూలకారణమైన నాటో తూర్పువైపు విస్తరణ అంశం కూడా పరిశీలించాలని కోరే అవకాశం ఉంది. మరోవైపు 30 రోజుల కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా ప్రతిస్పందన కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికే యుద్ధం ఆపడంలో తొలి అడుగుగా.. జెలెన్‌స్కీ ఈ డిమాండ్‌ను ఆమోదించిన విషయం తెలిసిందే. కాకపోతే పుతిన్ నుంచి మాత్రం ఎటువంటి సంకేతాలు వెలువడలేదు. ఈ చర్చలను అడ్డంపెట్టుకొని అమెరికా-ఉక్రెయిన్-ఐరోపాను వేరు చేయడానికి రష్యా అధ్యక్షుడు ప్రయత్నిస్తారనే భయాలు వాషింగ్టన్ బృందంలో ఉన్నాయి. మరోవైపు తమ డిమాండ్ల విషయంలో వాషింగ్టన్‌లోని రష్యా దౌత్య కార్యాలయం స్పందించేందుకు నిరాకరించింది. తాజాగా ఈ అంశంపై బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఏంజెలా స్టెంట్ మాట్లాడుతూ డిమాండ్లలో ఎటువంటి మినహాయింపులు ఇచ్చేందుకు రష్యన్లు సిద్ధంగా లేనట్లు కనిపిస్తోందన్నారు. గతంలో పలుమార్లు అమెరికా తిరస్కరించిన డిమాండ్లనే మళ్లీ చేస్తోంది. దీంతో మాస్కో శాంతి, అర్థవంతమైన చర్చలకు ఆసక్తిగా లేదని తెలుస్తోందన్నారు.

## రిపోర్టర్ల ఎదుటే జేడీ వాన్స్‌ను ట్రోల్ చేసిన ట్రంప్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వస్త్రధారణ చాలాకాలంగా నెట్టింట ట్రోలింగ్‌కు గురవుతోంది. తాజాగా ఆయన్ను ట్రోల్ చేసే వారి జాబితాలోకి అధ్యక్షుడు ట్రంప్ కూడా చేరిపోయారు. శ్వేతసౌధంలో ఓ దేశాధినేత, రిపోర్టర్ల ఎదుటే వాన్స్‌ను ఆట పట్టించారు. ఐరిష్ ప్రధాని మైఖెల్ మార్టిన్ బుధ వారం వైట్‌హౌస్‌ను సందర్శించారు. అనంతరం ఆయన సెయింట్ పాట్రిక్స్ డే వార్షిక సంబరాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ట్రంప్, వాన్స్‌తో ఓవల్ ఆఫీస్‌లో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ట్రంప్ ద్రవ్యోల్బణం గురించి మాట్లాడబోతూ.. హఠాత్తుగా జేడీ వాన్స్ వేసుకొన్న సాక్స్ వైపు చూస్తూ.. "ఈ సాక్స్ నాకు నచ్చాయి. ఏంటీ సాక్సులు" అని హఠాత్తుగా వాన్స్‌ను ట్రోల్ చేశారు. దీంతో అక్కడున్నవాళ్లంతా నవ్వడం మొదలుపెట్టారు. "నేను ఏకాగ్రతగా ఉందామనుకొంటున్నాను.. వాన్స్ సాక్స్‌లు నన్ను ఆకర్షించాయి" అని వ్యాఖ్యానించారు. వాన్స్ యాక్సెసరీస్ ఎంపికను ట్రంప్ మెచ్చుకొన్నారు. వాన్స్ తెల్లరంగు సాక్సులపై షామ్రాక్ ఆకుల డిజైన్లు ఉండటం ట్రంప్‌ను ఆకర్షించింది. వాస్తవానికి వాన్స్ ధరించే పొట్టి ప్యాంట్లపై ఇంటర్నెట్‌లో చాలాకాలంగా చర్చ జరుగుతోంది. గత నెల కూడా వాన్స్ డ్రెస్సింగ్ విధానం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఆయన 1700ల్లో నాటి ఆంగ్లేయులు ధరించే వస్త్రాలు, స్టాకింగ్స్‌ను ధరిస్తారని నెటిజన్లు అభిప్రాయపడ్డారు. "పొడుగు ప్యాంట్లు, పిక్కల పైకి సాక్సులు ధరించాలని సెకండ్ లేడీ సూచించాలని" పేర్కొన్నారు. ఇక ట్రంప్ కూడా ద్రవ్యోల్బణంపై చర్చను వాన్స్ సాక్స్ పైకి మళ్లించిన తర్వాత.. ఇక ఆ అంశాన్ని మళ్లీ మాట్లాడలేదు. ట్రంప్ కెనడా, మెక్సికో, చైనాతో మొదలుపెట్టిన వాణిజ్యయుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం పెరగొచ్చనే భయాలు అమెరికాలో ఉన్నాయి. దీనికితోడు ఆర్థిక మాంద్యం కూడా వస్తుందని నిపుణలు హెచ్చరిస్తున్నారు.

## సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యం



మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతో పాటు వెళ్లిన బచ్ విల్మోర్ కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఈక్రమంలో వారిని భూమిపైకి తిరిగి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ 10 మిషన్ వాయిదా పడింది. అమెరికా లోని ఫ్లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. ఈక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య ఉత్పన్నం కావడంతో దీన్ని ఆపేసినట్లు నాసా పేర్కొంది. సమస్యను పరిష్కరించి ఈ వారంలో మరో ప్రయోగం చేయనున్నట్లు తెలిపింది. దీంతో వ్యోమగాముల రాక మరికొన్ని రోజులు ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో వారు ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్మోర్ అప్పటినుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమగాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరిగిందని గతంలో అధికారులు పేర్కొన్నారు. ఇక సునీత విలియమ్స్, విల్మోర్ కొన్ని రోజుల క్రితం స్పేస్ నుంచి మీడియాతో మాట్లాడారు. తమకోసం మార్చి 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమి మీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు.

## ఈయూ సుంకాలు పెంచితే.. నేను ఇంకా ముందుకెళ్తా : ట్రంప్

ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఐరోపా కూటమి (ఈయూ) సైతం అగ్రరాజ్యంపై 28 బిలియన్ డాలర్ల (26 బిలియన్ యూరోలు) సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రతీకార సుంకాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈయూ మా దగ్గర వసూలు చేసినంతే తాము వసూలు చేస్తామని విలేకరులతో పేర్కొన్నారు. 'వాళ్లు మా దగ్గరం ఎంత వసూలు చేస్తే.. మేము కూడా వాళ్ల దగ్గరనుంచి అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్ వస్తువులపై మరిన్ని సుంకాలు విధించి ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని తెస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇక, త్వరలో రాగిపై కూడా ట్రంప్ సుంకాలు విధించనున్నారని వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు అమల్లోకి వచ్చాయని ట్రంప్ బుధవారం ప్రకటించారు. దీనివల్ల అమెరికాలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. ట్రంప్ నిర్ణయాన్ని ఈయూ వెంటనే తిప్పికొట్టింది. అమెరికా 28 బిలియన్ డాలర్ల సుంకాలను విధించిందని, తాము అంతే స్థాయిలో దానిపై 28 బిలియన్ డాలర్ల సుంకాన్ని విధిస్తున్నామని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్ ప్రకటించారు.

# స్నేహితుడి కోసం వచ్చి..
## అతడి చేతిలో అత్యాచారానికి గురైన బ్రిటిష్ మహిళ



**న్యూఢిల్లీ :** సోషల్ మీడియా వేదికగా పరిచయమైన స్నేహితుడి మాయమాటలు నమ్మి, అతడిని కలిసేందుకు ఓ యువతి బ్రిటన్ నుంచి భారత్‌కు వచ్చింది. ఇక్కడికి వచ్చిన ఆమె అతడి చేతిలోనే ఘోరంగా మోసపోయింది. హొటల్ గదిలో అత్యాచారానికి గురైంది. దిల్లీలో మహిపాల్‌పుర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. దిల్లీలో ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న కైలాశ్‌కు బ్రిటన్‌కు చెందిన మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. అతడిని చూసేందుకు ఇటీవల ఆమె భారత్‌కు వచ్చింది. మహిపాల్‌పుర్‌లోని ఒక హొటల్ గదిని బుక్ చేసుకుంది. ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాశ్.. మహిళతో అభ్యంతరకరంగా వ్యవహరించాడు. మరో స్నేహితుడితో కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తొలుత కైలాశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అక్కడి నుంచి తప్పించుకొని రిసెప్షన్ వద్దకు చేరుకునేందుకు లిఫ్ట్ ఎక్కిన తనను అతడి స్నేహితుడు లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. భారత్‌కు వచ్చిన ఆ మహిళ తొలుత మహారాష్ట్ర, గోవాల్లో పర్యటించింది. కైలాశ్‌ని కూడా అక్కడికి రమ్మని అడిగింది. అయితే తాను రాలేనని చెప్పి, ఆమెనే దిల్లీకి రావాలని కోరాడు. ఆమెతో ఇంగ్లిష్‌లో మాట్లాడేందుకు ఇబ్బందిపడిన కైలాశ్.. గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనను భారత్‌లోని బ్రిటన్ హైకమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కర్ణాటకలో కూడా ఇదేతరహా ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కొప్పళ జిల్లాలో కొందరు నిందితులు విదేశీ పర్యటకులపై దాడి చేసి, ముగ్గురిని కాల్వలోకి తోసి, ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడిన సంగతి తెలిసిందే. నదిలో పడినవారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అత్యాచారానికి గురైన వారిలో ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉందని పోలీసులు తెలిపారు.



## సుచిర్ బాలాజీ మృతి..
### చనిపోయే కొన్ని నిమిషాల ముందు సీసీటీవీ దృశ్యం బయటకు


**న్యూఢిల్లీ :** చాట్‌జీపీటీ మాతృ సంస్థ 'ఓపెన్ ఏఐ'లో నాలుగేళ్లు పరిశోధకుడిగా పనిచేసిన ప్రజా వేగు (విజిల్ బ్లోయర్), భారత సంతతి వ్యక్తి సుచిర్ బాలాజీ (26) గతేడాది అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా అతడి మరణానికి ముందు సీసీటీవీలో రికార్డయిన ఫొటోను సుచిర్ తల్లి పూర్ణిమారావు పంచుకున్నారు. ఆ ఫొటోలో అతడు ఫుడ్ పార్శిల్ పట్టుకొని లిఫ్ట్ ఎక్కుతున్నట్లు కనిపిస్తుంది. 'సుచిర్ చనిపోయిన రోజు రాత్రి 7:30 నిమిషాలకు సంబంధించిన ఫొటో ఇది. చీఫ్ మెడికల్ ఎగ్జామినర్ కార్యాలయం ఈ వీడియోను చూసింది. అయినప్పటికీ.. అతడు నిరాశకు లోనయ్యాడని, ఆత్మహత్య చేసుకున్నాడని నిర్ధరించారు. అంతేకాదు.. అతడు చనిపోయిన 3 రోజుల తర్వాత నిర్వహించిన శవపరీక్షలో డ్రగ్ మోతాదు ఎక్కువగా ఉందని తెలిపారు. అయితే, అది తప్పని మేము చేయించిన రిపోర్టులో వెల్లడైంది. దీనిపై టాక్సికాలజిస్ట్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నాం' అని పూర్ణిమారావు పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. సుచిర్ హత్యకు దీర్ఘకాలంగా ప్రణాళికలు రచించినట్లు ఆమె మరో పోస్టులో ఆరోపించారు. అతడు నివసించే అపార్టుమెంటు గ్యారేజీలో, ఎలివేటర్‌లో ఎలాంటి సీసీటీవీలు లేవని, వాటి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నా అవి పనిచేయడం లేదని తెలిపారు. ఇక, శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో గతేడాది నవంబర్ 26న బాలాజీ మృతి చెందాడు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రాథమిక విచారణ అనంతరం పోలీసులు దీన్ని ఆత్మహత్యగా పేర్కొన్నారు. దీనిపై అతడి తల్లి పూర్ణిమారావు న్యాయపోరాటానికి దిగారు. తన కుమారుడి మరణంపై అనుమానాలు వ్యక్తంచేస్తూ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్‌ను నియమించుకొని రెండోసారి శవపరీక్ష చేయించారు. అయితే ఆ ఫలితాలు పోలీసులు తెలిపిన దానికి భిన్నంగా ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసులు తమతో పేర్కొన్నట్లు పూర్ణిమా వెల్లడించారు. ఆ దృశ్యాల కోసం అపార్టుమెంటు సిబ్బందిని ఎవరూ సంప్రదించలేదని తెలిసిందని ఆమె పేర్కొనడం గమనార్హం. మరోవైపు.. సుచిర్ మృతిపై ఆ టెక్ సంస్థ సైతం స్పందించింది. అతడి మరణం తమను ఎంతో కలచివేసిందని సామాజిక మాధ్యమ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ కేసులో అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది.

## రైళ్లలో మెనూ ప్రదర్శన తప్పనిసరి : అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ :** రైళ్లలో అందించే ఆహార పదార్థాల మెనూ, ధరల పట్టిక వివరాలు ప్రయాణికులకు తెలియజేసేలా ప్రదర్శించడం తప్పనిసరి అని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభకు తెలిపారు. ప్రయాణికుల సమాచారం కోసం రైళ్లలో అందు బాటులో ఉన్న ఆహార పదార్థాల మెనూ కార్డు, ధరలు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉన్నాయని, ముద్రించిన మెనూ కార్డులు వెయిటర్ల వద్ద అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు అడిగితే వాటిని అందిస్తామని ఆయన లిఖిత పూర్వకంగా సభకు తెలియజేశారు.

## యూట్యూబ్ చూసి గోల్డ్ స్మగ్లింగ్ నేర్చుకున్నా
### నటి రన్యారావు సంచలన విషయాలు



**న్యూఢిల్లీ :** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడ నటి రన్యా రావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ఆమెను కస్టడీకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. విచారణ సందర్భంగా ఆమె పలు విషయాలను వెల్లడించి నట్లు తెలుస్తోంది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి తనకు కాల్స్ వచ్చాయని, యూట్యూబ్ వీడియోలు చూసి స్మగ్లింగ్ చేయడం నేర్చుకున్నానని ఆమె వాంగ్మూలంలో పేర్కొన్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. "గత రెండు వారాలుగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి నాకు కాల్స్ వచ్చాయి. మార్చి 1న ఓ విదేశీ ఫోన్ నంబరు నుంచి ఫోన్ వచ్చింది. దుబాయ్ ఎయిర్‌పోర్టులోని టెర్మినల్ 3 వద్ద ఉన్న గేట్ ఏ వద్దకు వెళ్లాలని సూచించారు. అక్కడ బంగారం తీసుకుని బెంగళూరులో డెలివరీ చేయాలని చెప్పారు. దుబాయ్ నుంచి ఇంతకు ముందెన్నడూ బంగారాన్ని అక్రమంగా తీసుకురాలేదు. స్మగ్లింగ్ చేయడం ఇదే మొదటిసారి" అని రన్యా రావు అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. "రెండు ప్లాస్టిక్ కవర్లలో బంగారాన్ని ఇచ్చారు. దాన్ని దాచడం కోసం బ్యాండేజ్‌లు, కత్తెరలను ఎయిర్‌పోర్టులో కొన్నాను. ఆ తర్వాత రెస్ట్‌రూమ్‌కు వెళ్లి ఆ బంగారం కడ్డీలను నా శరీరానికి అతికించుకున్నా. జీన్స్, బూట్లలో దాచిపెట్టా. ఇదంతా యూట్యూబ్ వీడియోలు చూసి నేర్చుకున్నా" అని నటి వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే, కాల్ చేసిన వ్యక్తి ఎవరన్న విషయం మాత్రం తనకు తెలియదని చెప్పారు. అతడి భాష చూస్తే ఆఫ్రికన్-అమెరికన్‌లా అనిపించిందన్నారు. ఆ బంగారం ఎవరికి ఇవ్వాలో కూడా తనకు తెలియదని నటి చెప్పారు. "ఎయిర్‌పోర్టు టోల్ గేట్ నుంచి బయటకు వచ్చాక సర్వీస్ రోడ్డులో వెళ్లమని నాకు సూచించారు. అక్కడ సిగ్నల్ దగ్గర ఆగి ఉన్న ఆటోలో పెట్టి వెళ్లిపోవాలని చెప్పారు. ఆ వ్యక్తి ఎవరనేది నాకు తెలియదు" అని రన్యారావు అధికారులకు తెలిపారు. ఫొటోగ్రఫీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే తాను పలుమార్లు దుబాయ్‌కు వెళ్లినట్లు ఆమె చెప్పారు. గతంలో యూరప్, ఆఫ్రికా, అమెరికాకు కూడా అనేకసార్లు వెళ్లానని పేర్కొన్నారు. ఈ వివరాలపై డీఆర్ఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆమె ఫోన్, ల్యాప్‌టాప్‌లో ఉన్న డేటా ఆధారంగా స్మగ్లింగ్ సిండికేట్ నంబర్లను ట్రాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# రోహిత్ టార్గెట్ అదేనా?

## అప్పటి వరకు 'నో రిటైర్‌మెంట్'




టీ20 ప్రపంచ కప్ గెలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీని అందించాడు. ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పేశాడు. ఇప్పుడు వన్డేలకూ గుడ్‌బై చెబుతాడని అంతా భావించారు. కానీ, రిటైర్‌మెంట్ తీసుకోవడం లేదంటూ స్పష్టంచేసేశాడు. ఆ ఆటగాడు ఎవరనేది ఇప్పటికే అర్థమైపోయిందిగా. అతడే.. భారత కెప్టెన్ రోహిత్ శర్మ. ఈ క్రమంలో వన్డే ప్రపంచకప్ 2027 వరకూ ఉంటాడని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ (2025-27) ఫైనల్‌లోనూ ఆడాలనేది అతడి అభిమతంగా ఉందనేది వారి అంచనా. "రోహిత్ అనుకున్నవిధంగా భావిస్తే మాత్రం అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ మరో రెండేళ్లపాటు కొనసాగే అవకాశం ఉంది. దక్షిణాఫ్రికా-జింబాబ్వే-నమీబియా ఆతిథ్యంలో వన్డే ప్రపంచ కప్ 2027 టోర్నీ జరగనుంది. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా అదే ఏడాది ఉంది. ఈ రెండింటిని గెలిచి ఘనంగా కెరీర్‌కు వీడ్కోలు పలకాలనేది రోహిత్ భావన" అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

### ఐపీఎల్ తర్వాతే ఓ నిర్ణయం..

రోహిత్ శర్మ మరో నెల రోజుల్లో 38వ సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నాడు. 2027 నాటికి అతడికి 40 ఏళ్లు వస్తాయి. అప్పటివరకు కొనసాగాలంటే ఫిట్‌నెస్‌తోపాటు బ్యాటింగ్‌లో ఫామ్ అత్యంత కీలకం. టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో కలిసి రోహిత్ పనిచేయనున్నట్లు తెలుస్తోంది. రాబోయే రెండేళ్లలో భారత్ 27 వన్డేలు ఆడే అవకాశం ఉంది. దినేశ్ కార్తిక్ నుంచి కేఎల్ రాహుల్ వరకు నాయర్ కోచింగ్‌పై మంచి గురి ఉంది. రోహిత్‌తో కలిసి ఆడిన అనుభవం ఉంది. అయితే, టెస్టు భవిష్యత్తుపై మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. గత బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో రోహిత్ ప్రదర్శన గొప్పగా ఏమీ లేదు. దీంతో ఐపీఎల్ ముగిసిన తర్వాత టెస్టు కెరీర్‌పై రోహిత్ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఇంగ్లాండ్‌తో జూన్‌లో టెస్టు సిరీస్ జరగనుంది. అప్పుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్ మొదలవుతుంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోవాలంటే భారత్‌కు ఈ సిరీస్ అత్యంత కీలకం.




# ఆ మ్యాచ్ వచ్చిందంటే..

## ధోనీ పక్కనే ఉండాలనుకుంటా : సంజు శాంసన్

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో ఎప్పుడూ ఉండాలని.. అతడి ఆలోచనలను తీసుకొని కెరీర్‌లో ఉన్నత స్థానాలకు వెళ్లాలనేదే తన ఆకాంక్ష అంటూ భారత ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్ మరో పది రోజుల్లోపే ప్రారంభం కానుంది. సంజు శాంసన్, ఎంఎస్ ధోనీ కలిసి ఓ అడ్వటైజ్‌మెంట్‌లోనూ కలిసి నటించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడే ప్రతి సందర్భంలోనూ ధోనీతో కలిసి ముచ్చటించేందుకు ఆసక్తి చూపిస్తానని సంజు తెలిపాడు. తొలిసారి షార్జా వేదికగా 2020 సీజన్‌లో ధోనీతో మాట్లాడిన తర్వాత తమ మధ్య బంధం బలపడినట్లు వెల్లడించాడు. "ప్రతి యువ క్రికెటర్ మాదిరిగానే నేను కూడా ఎంఎస్ ధోనీ పక్కన ఉండేందుకు ఇష్టపడతా. సీఎస్కేతో మ్యాచ్ అనంతరం ధోనీ పక్కనే కూర్చొని మాట్లాడేవాడిని. వ్యక్తిగత విషయాలూ అడిగేవాడిని. అదెలా ఉంటుందంటే కల నిజమైనట్లుగా భావించేవాడిని. నాకు ఇప్పటికీ ఓ మ్యాచ్ గుర్తుంది. షార్జాలో చెన్నైపై 70ం పరుగులు చేశా. ఆ మ్యాచ్‌లో మేం గెలిచాం. నాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది. ఆ తర్వాత మహీ భాయ్‌ను కలిశా. అప్పట్నుంచి మా రిలేషన్ బలపడింది. ఇప్పటికీ తరచూ అతడిని కలుస్తూ ఉంటా. రెండు రోజుల కిందటే కలిశా. నిజంగా మ్యాచ్‌లతోపాటు షూటింగ్స్ కోసం అతడితో భేటీ కావడం నిజంగా అద్భుతమనిపిస్తోంది. నేను ఇప్పటికీ కలలోనే బతికేస్తున్నానేమో అనుకుంటా" అని సంజు శాంసన్ వెల్లడించాడు.

### సన్‌రైజర్స్‌తో తొలిపోరు

ఐపీఎల్ 18వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్‌ను గువాహటి వేదికగా మార్చి 30న ఢీకొట్టనుంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ సందర్భంగా సంజు శాంసన్‌కు గాయమైంది. దీంతో అతడు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. చిన్నపాటి శస్త్రచికిత్స చేయించుకోవడంతో రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లో ఆడలేదు. ఇప్పుడు దానినుంచి కోలుకుని ఐపీఎల్ కోసం సిద్ధమయ్యాడు.



## పాక్ క్రికెట్ స్థాయి ఏంటో ఐసీసీ ఈవెంట్‌లో ప్రతిబింబించింది : కమ్రాన్ అక్మల్

పాకిస్థాన్ ఆతిథ్యంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన టీమ్‌ఇండియా విజేతగా నిలిచింది. కానీ, కప్‌ను అందించే ప్రెజెంటేషన్ కార్యక్రమంలో మాత్రం పీసీబీ నుంచి ఒక్క ప్రతినిధికీ అవకాశం దక్కలేదు. పీసీబీ ఛైర్మన్ మోసిన్ నక్వీ పార్లమెంట్ సమావేశాల వల్ల వెళ్లలేకపోయారు. సీఓఓ సుమైర్ అహ్మద్ దుబాయ్‌లోనే ఉన్నప్పటికీ.. పోడియం మీదకు మాత్రం ఆహ్వానించలేదు. దీనిపై చాలా విమర్శలు వచ్చినా ఐసీసీ మాత్రం స్పష్టమైన సమాధానమే ఇచ్చింది. పోడియంపై ఛైర్మన్ లేదా ఆఫీస్ బేరర్ స్థాయి వారినే ఆహ్వానించామని.. మిగతావారికి అవకాశం ఇవ్వలేదని పేర్కొంది. ఈక్రమంలో పాక్ క్రికెట్ బోర్డుకు అసలు అర్హతే లేదని ఆ జట్టు మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ వ్యాఖ్యానించాడు. ఇదే విషయం ఐసీసీ కార్యక్రమంలో ప్రతిబింబించిందని తెలిపాడు. "మన స్థాయి ఏంటనేది అద్దంలో ఐసీసీ చూపించింది. టోర్నమెంట్ డైరెక్టర్ అక్కడే ఉన్నారు. అతడు అందుబాటులోనే ఉన్నప్పటికీ ప్రెజెంటేషన్ కార్యక్రమంలోకి ఎందుకు పోడియం మీదకు వెళ్లలేకపోయాడు? ఎందుకంటే మనకు అర్హత లేదు కాబట్టే. మనం నాణ్యమైన క్రికెట్ ఆడలేదు. ఇతర జట్లకు మనమేంటో ప్రత్యక్షంగా చూపించినట్లైంది. పాకిస్థాన్ టోర్నీని ఎలా నిర్వహించిందని ఎవరూ మాట్లాడుకోవడం లేదు. అదే మనం అద్భుతమైన క్రికెట్ ఆడుంటే.. పరిస్థితి విభిన్నంగా ఉండేది. కేవలం స్వార్థంతో ఆడితే గౌరవం దక్కదనడానికి ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ" అని కమ్రాన్ అక్మల్ తెలిపాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన పాక్ కనీసం ఒక్క విజయం కూడా లేకుండానే గ్రూప్ స్టేజ్ నుంచి వైదొలిగింది. భారత్, న్యూజిలాండ్ చేతుల్లో ఓటమిని చవిచూసిన పాక్.. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన సంగతి తెలిసిందే.

## రోహిత్ శర్మను విమర్శించడానికి ఒక్క కారణమూ లేదు

### ఏబీ డివిలియర్స్



టీమ్‌ఇండియాకు వరుసగా రెండో ఐసీసీ టైటిల్ అందించిన రోహిత్ శర్మపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ప్రశంసలు కురిపించాడు. ఇతర కెప్టెన్లతో పోలిస్తే అతని రికార్డు చాలా మెరుగ్గా ఉందని, బ్యాటర్‌గానూ రాణిస్తున్నాడని పేర్కొన్నాడు. రోహిత్ రిటైర్ కావడానికి, అతడిని విమర్శించడానికి ఒక్క కారణమూ లేదని ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ప్రచారం జరిగింది. అయితే, ఫైనల్ మ్యాచ్ అనంతరం హిట్‌మ్యాన్ దీనిపై స్పందించాడు. తన రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వన్డే ఫార్మాట్ నుంచి ఇప్పుడే తాను రిటైర్ కావట్లేదని స్పష్టత ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే పలువురు క్రికెటర్లు రోహిత్ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా నిలుస్తున్నారు. 'ఇతర కెప్టెన్లతో పోల్చి చూస్తే రోహిత్ విన్నింగ్ పర్సంటేజీ ఎక్కువ. అది దాదాపు 74 శాతంగా ఉంది. ఇది గతంలోని ఇతర కెప్టెన్ల కంటే చాలా ఎక్కువ. అతను మరింత కాలం ఆడితే ఆల్‌టైమ్ వన్డే కెప్టెన్లలో ఒకడిగా నిలుస్తాడు. రోహిత్ కూడా తాను రిటైర్ కావడం లేదని చెప్పాడు. దీనిపై వదంతులు వ్యాప్తి చేయడం ఆపాలని కోరాడు. రోహిత్ ఎందుకు రిటైర్ కావాలి? అతనికి కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ మంచి రికార్డు ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 76 పరుగులు చేసి గొప్ప శుభారంభాన్ని అందించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. తీవ్ర ఒత్తిడిలోనూ మంచి నిర్ణయాలు తీసుకుని జట్టును విజయపథంలో నడిపించాడు. రోహిత్ రిటైర్ అవ్వడానికి, అతణ్ని విమర్శించేందుకు ఒక్క కారణమూ లేదు. అతని రికార్డులే అతను ఎంత గొప్ప ఆటగాడో చెప్తాయి. అంతే కాదు, రోహిత్ తన ఆటను కూడా మార్చుకున్నాడు. గతంలో కంటే పవర్‌ప్లేలో అతని స్ట్రైక్ రేట్ పెరిగింది' అని ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు.

## అఫ్రిది నన్ను మారిపోమన్నాడు.. నా కెరీర్ నాశనమైంది : డానిష్ కనేరియా



పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పాక్‌లో వివక్షను ఎదుర్కొన్నట్లు పేర్కొన్న అతడు.. తన కెరీర్ నాశనం కావడానికి అదే ప్రధాన కారణమని వ్యాఖ్యానించాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదిపై తీవ్ర విమర్శలనూ గుప్పించాడు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో డానిష్ మాట్లాడాడు. "మనమంతా ఇక్కడ కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. పాకిస్థాన్‌లో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకోవడం బాగుంది. అక్కడ చాలా వివక్షను ఎదుర్కొన్నాం. ఇప్పుడు మన గళం విప్పుతున్నాం. నేను కూడా పాక్‌లో చాలాసార్లు వివక్షను అనుభవించా. నా కెరీర్ నాశనం అయింది. నాకు తగినట్లుగా గౌరవం పొందలేకపోయా. కారణం పాక్‌లో మైనారిటీలం కావడమే. ఇప్పుడు నేను అమెరికాలో ఉన్నా. మనం పాక్‌లో అనుభవించిన కష్టాలు ఎలాంటివో అమెరికాకు తెలియాలి. అప్పుడే ఏదొక చర్యలు తీసుకోనేందుకు ఆస్కారముంటుంది" అని కనేరియా వెల్లడించాడు.

**ఇంజామామ్ సపోర్ట్..** పాకిస్థాన్ తరఫున 61 టెస్టులు ఆడిన కనేరియా ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, షాహిద్ అఫ్రిది సారథిగా ఉన్నప్పుడు తనను మతం మారమని తరచూ ఒత్తిడి చేసేవాడని కనేరియా తెలిపాడు. " పాక్ కోసం నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించా. నాకు మద్దతుగా నిలిచిన ఏకైక కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ మాత్రమే. షోయబ్ అక్తర్, షాహిద్ అఫ్రిది సహా ఇతర ప్లేయర్లలో కొందరు తీవ్రంగా ఇబ్బంది పెట్టేవారు. కనీసం నాతో కలిసి తినేవాళ్లూ కాదు. షాహిద్ అఫ్రిది అందరికంటే ఎక్కువగా నన్ను మతం మారమని ఒత్తిడి చేసేవాడు. చాలాసార్లు అడుగుతూనే ఉండేవాడు. ఇంజమామ్ మాత్రం అలాంటి టాపిక్ కూడా తీసుకొచ్చేవాడు కాదు" అని కనేరియా వ్యాఖ్యానించాడు.


# స్టార్‌లింక్‌కు భారత్ అంత ఈజీ కాదు



శాటిలైట్ కమ్యూనికేషన్స్ సాయంతో ఇంటర్నెట్ సేవలందిం చేందుకు ఎలాన్ మస్క్ సంస్థ స్పేస్‌ఎక్స్‌తో దేశీయ టెలికాం సంస్థలు భారతీ ఎయిర్‌టెల్, జియో ఒప్పందం చేసుకున్నాయి. స్పేస్‌ఎక్స్ అనుబంధ స్టార్‌లింక్ ఇప్పటికే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను 100 దేశాల్లో అందిస్తోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి భద్రతా పరమైన అనుమతులు లభిస్తే మన దేశంలోనూ ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అయితే, స్టార్‌లింక్ సేవలకు దేశంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దేశీయ టెలికాం సంస్థలకు స్పెక్ట్రమ్ కేటాయించేందుకు అనుసరిస్తున్న వేలం పద్ధతినే శాటిలైట్ కమ్యూనికేషన్స్ సంస్థలకూ అమలు చేయాలని గతంలో ఎయిర్‌టెల్, జియో కోరాయి. కట్ చేస్తే.. ఆ రెండు సంస్థలే ప్రధాని మోదీ అమెరికా పర్యటన తరవాతి పరిణామాల్లో స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నాయి. కాబట్టి భారత్‌లో స్టార్ లింక్ ఎంట్రీ మార్గం దాదాపు సుగమం అయినట్లే. స్టార్‌లింక్‌కు చెందిన 6,000 లియో (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాలు భూమికి దగ్గరగా (దాదాపు 550 కి.మీ.ఎత్తున) ఉండే కక్ష్యలో పరిభ్రమిస్తుంటాయి. భూమి నుంచి ఈ ఉపగ్రహాలు తక్కువ దూరంలో ఉండడం వల్ల తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సేవలను ఆస్వాదించొచ్చు. దేశంలో ఇంటర్నెట్ వినియోగదార్లు కోట్లలో ఉన్నప్పటికీ.. నెట్‌వేగం సరిగా లేని మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాలు చాలా ఉన్నాయి. అలాంటి చోట ఇంటర్నెట్ సేవలందిచేందుకు స్టార్ లింక్ ఉపయోగపడుతుంది.

అసలైన సవాళ్లు ఇవే..

- స్టార్ లింక్ అందిస్తున్న శాటిలైట్ సేవల ఏర్పాటు ఖర్చు ఎక్కువ. స్టార్ లింక్ ఇన్‌స్టలేషన్‌కు దాదాపు రూ.30,500, నెలవారీ సబ్‌స్క్రిప్షన్ సగటు రూ.10వేలు ఉంది. మన దేశంలో ఈ ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.
- స్టార్ లింక్‌లో ప్రస్తుతం డౌన్‌లోడ్ స్పీడ్ 25-220 వేగం ఉంటోంది. దేశీయంగా టెలికాం కంపెనీలు ఫైబర్, ఎయిర్‌ఫైబర్ సేవల ద్వారా 100 వేగంలో అపరిమిత డేటాను రూ.599కే అందిస్తున్నాయి.
- ఛార్జీల పరంగా చూస్తే ఫైబర్, టెలికాం టవర్లు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండే నగరాలు, పట్టణాల్లో స్టార్ లింక్ సేవల విస్తరణకు అవకాశం తక్కువ. అంటే ఇంటర్నెట్ సేవలందించేందుకు ఏమాత్రం అవకాశం లేని కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు మాత్రమే స్టార్ లింక్ సేవలు పరిమితం కానున్నాయి.
- శాటిలైట్ సిగ్నళ్ల ద్వారా డేటా అందించాలంటే వాతావరణం కూడా అనుకూలించాలి. ఒకవేళ వర్షాలు, దట్టమైన మేఘాలు కమ్ముకొన్నా సిగ్నళ్లకు విఘాతం కలుగుతుంది.
- దేశంలో టెలికాం విభాగంలో జియో, ఎయిర్‌టెల్ సంస్థల హవా కొనసాగుతోంది. ఆయా సంస్థలు బ్రాడ్‌బ్యాండ్ సేవలనూ అందిస్తున్నాయి. అదీ తక్కువ ధరలో. కాబట్టి ఈ సంస్థలకు స్టార్ లింక్ ఏమాత్రం పోటీ కాబోదని నిపుణులు చెబుతున్నారు. చూడాలి భారత్‌లో స్టార్ లింక్ ఏమేర ప్రభావం చూపుతుందో.



## ఫ్రెషర్లకు గుడ్ న్యూస్..

### వచ్చే ఏడాది ఐటీలో నియామకాలు డబుల్

ఐటీ రంగంలో ఫ్రెషర్ల నియామకాలు పుంజుకొనే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి మొదలుకానున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 1,50,000 మందిని కంపెనీలు నియమించుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదాపు రెట్టింపు నియామకాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని రిక్రూటింగ్ సంస్థ టీమ్‌లీజ్ తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి ఐటీలో కొత్తగా నియమించుకొనే వారి సంఖ్య 85వేల నుంచి 95 వేలకు చేరే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీని సంఖ్య దాదాపు రెట్టింపు కానుంది. ఇక యాక్సెంచర్, క్యాప్‌జెమిని, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ఐటీ సేవల సంస్థలు 1,60,000 నుంచి 1,80,000 మంది వరకు ఫ్రెషర్లను నియమించుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. 2024లో పెద్దఎత్తున ఉద్యోగాల కోతలు, నూతన నియామకాలు నెమ్మదించడం వల్ల 280 బిలియన్ డాలర్లకు పైగా ఉన్న ఔట్‌సోర్సింగ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంది. ఇక 2025 ఆర్థిక సంవత్సరంలో ఫ్రెషర్ల నియామకాలు తగ్గినప్పటికీ కొంత మొత్తం ఉద్యోగుల సంఖ్య కాస్త పెరిగింది. అమెరికా అధ్యక్షుడు చేపడుతున్న సుంకాల ప్రతిపాదనలు, ఆర్థిక అనిశ్చితి విధివిధానాల కారణంగా సెంటిమెంట్ మరీ దెబ్బతింది. అయితే చాలా కంపెనీలు తమ శ్రామిక శక్తిని, ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పరివర్తనలో పాత్రల కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ నైపుణ్యంతో తాజాగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని వచ్చే వారి నియామకాలు పెరిగే అవకాశం ఉందని టీమ్‌లీజ్ డిజిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నీతి శర్మ అన్నారు.

## 200 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

### 22,400 దిగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్ సూచీలు.. ఇంట్రాడేలో ఆ లాభాలను కోల్పోయాయి. హోలీ సందర్భంగా శుక్రవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈకి సెలవు కావడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాల వల్ల ఎప్పుడేం జరుగుతోందోనన్న భయాలు ప్రపంచ మార్కెట్లను వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా పొజిషన్లు తీసుకొనేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రాలేదని అనలిస్టులు చెబుతున్నారు. దీంతో సెన్సెక్స్ వరుసగా ఐదో రోజు నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,400 దిగువన వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ స్మాల్, మిడ్ క్యాప్ సూచీలూ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 74,392.54 పాయింట్ల వద్ద (క్రితం 74,029.76) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401 వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత అమ్మకాలతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్ల నష్టంతో 22,397.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 22 పైసలు బలపడి 87గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, టాటాస్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 డాలర్లు, బంగారం ఔన్సు 2953 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



# 'యుగానికి ఒక్కడు'

## 260 రోజుల షూట్.. 2వేలమంది ఆర్టిస్టులు..

యుగానికి ఒక్కడు... తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించిన తమిళ చిత్రాల్లో ఇదీ ఒకటి. 2010లో విడుదలైన ఈ మూవీ ఇక్కడి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అంతేకాదు, కార్తి తెలుగులో మంచి మార్కెట్ ఏర్పడటానికి బీజం వేసింది. దాదాపు 15ఏళ్ల తర్వాత మళ్లీ మార్చి 14న తెలుగులో రీ-రిలీజ్ అవుతోంది. మరి 'యుగానికి ఒక్కడు' వెనక ఉన్న ఆసక్తికర విషయాలేంటి? షూటింగ్ కోసం పడిన కష్టాలేంటి? 13వ శతాబ్దంలో పాండ్యులు, చోళుల మధ్య యుద్ధం జరుగుతుంది. చోళులు గెలిచి పాండ్యుల కులదైవం ప్రతిమను ఎత్తుకెళ్లి తమ రాజ్యంలో ఉంచి అవమానిస్తుంటారు. దీంతో పాండ్యులు ప్రతి దాడి చేస్తారు. శత్రుసేనల చేతిలో తన వంశం అంతమవకూడదని అప్పటి చోళ రాజు తన కుమారుడిని తన రాజగురువుకు అప్పగించి, వాళ్లకు రక్షణగా కొంతమంది సైనికులను పంపుతాడు. అలా పయనం మొదలు పెట్టిన రాజగురువు ద్రవిడనాడు నుంచి నేటి వియత్నాంలోని 'మిన్-గువా'కు చేరుకుంటాడు. కట్ చేస్తే, చంద్రమౌళి (ప్రతాప్ కె పోతన్) అనే పురావస్తుశాఖ ప్రొఫెసర్ చోళ యువరాజు గురించి తెలుసుకునేందుకు వెళ్లి మాయమవుతాడు. కనిపించకుండా పోయిన ప్రొఫెసర్‌ను కనిపెడతానని అనిత (రీమాసేన్), అతడి కుమార్తె లావణ్య (ఆండ్రియా)కు చెబుతుంది. తమతో పాటు, వియత్నాంకు రావచ్చని చెబుతుంది. దారిలో అవసరమైన సామాన్లు మోసేందుకు ముత్తు (కార్తి) అతడి మనుషులు కూలీలుగా వస్తారు. చోళ యువరాజు పయనించిన మార్గంలో వెళ్లిన అనిత, లావణ్య, ముత్తులకు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చోళులు సృష్టించిన ఏడు ప్రమాదాలను ఎలా దాటారు? చివరకు లావణ్య తండ్రి కనిపించాడా? ఇంతకీ 'యుగానికి ఆ ఒక్కడు' ఎవరు?అన్నది చిత్ర కథ. కథానాయికలు రీమాసేన్, ఆండ్రియాలను కేవలం 45-60 రోజుల డేట్స్ అడగ్గా, వాటిని మూడేళ్ల పాటు పెంచుకుంటూ వెళ్లారు. చోళరాజుగా నటించిన పార్తిబన్ 40 రోజుల డేట్స్ ఇవ్వగా, అవి 140 రోజులు అయింది. మొత్తం 260 రోజులకు పైగా షూటింగ్ జరిగింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులే ఏడెనిమిది నెలలు పట్టాయి. దర్శకుడు సెల్వరాఘవన్ ఎడిటింగ్ టేబుల్‌పై కూర్చొన తర్వాత సినిమా నిడివి 3 గంటలా 1 నిమిషం వచ్చింది. ఎలాంటి కట్స్ లేకుండా యథాతథంగా తమిళంలో విడుదల చేశారు. సంక్రాంతి కానుకగా తమిళంలో వచ్చిన ఈ మూవీ ఫిబ్రవరిలో తెలుగులో విడుదలైంది. ఇక్కడ ఎడిట్ చేసిన వెర్షన్‌నే ప్రదర్శించారు. తొలి రోజు నుంచే మంచి టాక్‌ను తెచ్చుకుంది. సెకండాఫ్‌లో వచ్చే గుహ సన్నివేశాలను 90 రోజుల రాత్రిపూట షూట్ చేశారు. అందులో 2వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. 'ఆయిరతిల్ ఒరువన్'కు సీక్వెల్ ఉంటుందని సెల్వరాఘవన్ ఇప్పటికే ప్రకటించారు. ధనుష్ కథానాయకుడిగా దీన్ని తెరకెక్కించనున్నట్లు ప్రకటించారు. కానీ, ప్రకటన మినహా దీని గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. మరి సీక్వెల్‌లో చోళ రాజగురువుగా కార్తి కనిపిస్తే చోళ యువరాజుగా ధనుష్ కనిపిస్తాడేమో చూడాలి. పాండ్యులపై ప్రతీకారం ఎలా తీర్చుకుంటాడన్నది కూడా ఆసక్తికరం.

# ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?

## మార్చి 21న సలార్ రీరిలిజ్.. అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్



కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

# ఎన్టీఆర్ ధరించిన గడియారం ధర ఎంతో తెలుసా..?





జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది.



# కుమార్తె ఫొటోలు తొలగించడం..

## అలియా ఏమన్నారంటే

తన కుమార్తె రాహా విషయంలో బాలీవుడ్ నటి అలియాభట్ ఇటీవల ఒక కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. రాహా గోప్యతకు భంగం కలగకుండా ఉండేలా.. పాపకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టా నుంచి ఆమె తొలగించారు. ఇదే విషయమై తాజాగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. పాప సంరక్షణ కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఫొటోగ్రాఫర్లు, మీడియా తన అభిప్రాయాన్ని గౌరవించాలని కోరారు. "మా ఇంట్లోకి దుండగులు చొరబడి.. రాహాను నాకు దూరంగా తీసుకువెళ్లిపోతున్నట్లు ఓసారి పీడకల వచ్చింది. అంతకంటే దారుణమైన కల మరొకటి ఉండదు. అందుకే పాప సంరక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలని నిర్ణయించుకున్నా. తన గోప్యతకు భంగం కలగకుండా ఉండేలా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాం. కాబట్టి, మా అభ్యర్థనను అర్థం చేసుకోండి. మా అనుమతి లేకుండా తన ఫొటోలు తీయొద్దు. ఒకవేళ ఎప్పుడైనా మాతోపాటు పాప ఫొటోలను తీస్తే.. తన మొహం కనిపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోగలరు. సరైన సమయం వచ్చాక ఆమెను తప్పకుండా మేమే మీ అందరి ముందుకు తీసుకువస్తాం" అని అలియా చెప్పారు. తాము ఎంత చెప్పినా వినకపోతే వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. పాప జన్మించిన తర్వాత తన జీవితం ఎంతో మారిందన్నారు. సమయానుగుణంగా తాను పరుగులు పెడుతున్నానని తెలిపారు. "పాప రాకతో నా జీవితం పరిపూర్ణమైనట్లు అనిపిస్తుంది. తను పుట్టాక నేను ఎంతో మారాను. ప్రస్తుతం నాకు రోజులు ఎంతో బిజీ బిజీగా గడుస్తున్నాయి. ఉదయం నిద్రలేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకూ వర్క్, పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన పనులతో జీవితాన్ని గడుపుతున్నా. నా జీవితం పరుగులు పెడుతున్నట్లు అనిపిస్తుంది. రాహాతో ఉన్నప్పుడు నేను కూడా చిన్నపిల్లని అయిపోతా. అన్ని విషయాల్లో తనకు స్వేచ్ఛనిస్తుంటా" అని వెల్లడించారు. ఈ ఏడాది జరగనున్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో తాను పాల్గొంటున్నట్లు ఆమె చెప్పారు. ఆ కార్యక్రమం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.



మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన

# అనుపమ పరదా సినిమాలో

# సమంత గెస్ట్‌రోల్?

టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు.



# 'కోర్ట్' హిట్..

## 'హిట్ 3' దర్శకుడు ఆసక్తికర పోస్ట్

తాను నిర్మాతగా వ్యవహరించిన 'కోర్ట్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన విషయం తెలిసిందే. 'కోర్ట్' నచ్చకపోతే తన అప్‌కమింగ్ మూవీ 'హిట్ 3' చూడొద్దని బహిరంగంగా చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలను ఉద్దేశించి 'హిట్ 3' దర్శకుడు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్‌జగదీశ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కోర్ట్'. మార్చి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీని పెయిడ్ ప్రీమియర్స్ ప్రదర్శించగా ఇది మంచి ప్రేక్షకాదరణతో హిట్ టాక్ సొంతం చేసుకుంది. దీంతో తన సినిమా సేఫ్ అంటూ శైలేశ్ కొలను పోస్ట్ పెట్టారు. "నా సినిమా సేఫ్ (హిట్ 3). 'కోర్ట్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. ఇది కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. అందరూ చూడాల్సిన చిత్రమిది. మూవీ యూనిట్‌కు నా అభినందనలు. ప్రియదర్శి.. నువ్వు మరో విజయం సాధించావు. ఇక నా 'హిట్ 3' ఎడిట్ రూమ్‌కు వెళ్లాలి. అందరూ కోర్ట్ సినిమా చూడండి" అని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌కు 'మిర్చి'లో ప్రభాస్ పోస్టర్‌ను జోడించారు. మిర్చిలో ప్రభాస్ 'నా ఫ్యామిలీ సేఫ్' అని డైలాగు చెప్పే ఇమేజ్‌లను శైలేశ్ కొలను పంచుకున్నారు. అంటే 'కోర్ట్'కు హిట్ టాక్ వచ్చింది కాబట్టి 'హిట్ 3' సినిమా సేఫ్ అని తన పోస్ట్‌తో వివరించారు.


EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com